# ఇండియన్ ఎకానమీ

## వ్యవసాయ రంగం

**1.** ప్రపంచంలో సాగుకు యోగ్యమైన మొత్తం భూమిలో భారతదేశం వాటా సుమారు ఎంత శాతం?

1) 3% 2) 4% 3) 5% 4) 5.6%

**2.** ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు వ్యవసాయ రంగం కంటే ఇతర రంగాలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగానికి సంబంధించిన ఏ అంశం క్షీణిస్తుంది?

1) వాటా వ్యయం 2) వాటా శాతం

3) రాబడి విలువ 4) ఉత్పత్తుల విలువ

**3.** భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభమైన తర్వాత జాతీయ ఆదాయంలో వివిధ రంగాల వాటాల్లోని మార్పులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) వ్యవసాయ రంగం వాటా తగ్గింది.

బి) పారిశ్రామిక రంగం వాటా పెరిగింది.

సి) సేవా రంగం వాటా పెరిగింది.

డి) పారిశ్రామిక రంగంలోని పెరుగుదల కంటే సేవా రంగంలోని పెరుగుదల ఎక్కువగా ఉంది.

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**4.** 2010 – 11లో భారతదేశంలో మొత్తం పంట విస్తీర్ణంలో నీటిపారుదల సౌకర్యం ఉన్న భూమి ఎంత? (శాతంలో)

1) 43% 2) 44% 3) 45% 4) 47%

**5.** ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన జాతీయ వ్యవసాయ కమిషన్ వ్యవసాయ పునరుద్ధరణ కోసం సూచించిన అంశాల్లో లేనిది ఏది?

1) వ్యవసాయ పరపతి, బీమా సదుపాయాలు కల్పించడం.

2) భూసారాన్ని పెంపొందించడం.

3) బ్యాంక్ వడ్డీరేట్లకు, వడ్డీవ్యాపారస్థులు ఇచ్చే వడ్డీరేట్లకు మధ్య అంతరాన్ని తగ్గించడం.

4) ఉత్పత్తిదారుడు పొందే ధరకు, వినియోగదారుడు చెల్లించే ధరకు మధ్య అంతరాన్ని తగ్గించడం.

**6.** అందుబాటులో ఉన్న నీటిపారుదల సౌకర్యాలను వ్యవసాయదారులు పూర్తిగా వినియోగించుకోలేకపోవడం వల్ల పంటల ఉత్పాదకత తక్కువగా ఉందని తెలయజేసే అంశం ......

1) వినియోగ కారణం 2) వ్యవస్థాపర కారణం

3) పర్యావరణ కారణం 4) సాంకేతిక కారణం

**7.** ఏ రకమైన వ్యవసాయ కమతాలు భారతదేశంలో అత్యధికంగా ఉన్నాయి?

1) ఉపాంత కమతాలు 2) చిన్న కమతాలు

3) మధ్యతరహా కమతాలు 4) పెద్ద కమతాలు

**8.** వ్యవసాయం, అనుబంధ విషయాలపై సమాచారాన్ని సమకూర్చి, ముద్రించే సంస్థ ఏది?

1) భారత గణాంక సంస్థ 2) అనువర్తిత ఆర్థిక పరిశోధన జాతీయ మండలి

3) జాతీయ నమూనా సర్వే సంస్థ 4) జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి

**9.** జాతీయ వ్యవసాయ విధానం – 2000 వ్యవసాయ రంగంలో ఎంత శాతం వృద్ధిరేటు సాధించాలని నిర్దేశించింది?

1) 3% 2) 4% 3) 5% 4) 6%

**10.** భూమి – మానవ సంబంధాలను మార్చడానికి ప్రవేశపెట్టిన భూసంస్కరణ విధానం ద్వారా వేటిని తగ్గించాలని నిర్ణయించారు?

1) భూ యాజమాన్య అసమానతలు 2) కమతాల ఏకీకరణ

3) భూ కమతాల విచ్ఛిన్నం 4) పంటల రాబడి వ్యత్యాసాలు

**11.** భారతదేశంలో ప్రవేశపెట్టిన భూ సంస్కరణలు దేనికి సంబంధించినవి?

1) భూ కమతాలపై గరిష్ఠ పరిమితి 2) మధ్యవర్తుల తొలగింపు

3) కౌలు సంస్కరణలు 4) అన్నీ

**12.** కిందివాటిలో భారత వ్యవసాయరంగ లక్షణాలకు సంబంధించి సరికానిది ఏది?

1) వర్షాధార వ్యవసాయం 2) ప్రచ్ఛన్న నిరుద్యోగిత

3) పెద్ద కమతాలు 4) భూమి పంపిణీలో అసమానతలు

**13.** కిందివాటిలో ప్రాథమిక రంగానికి సంబంధించి సరికాని అంశం ఏది?

1) వ్యవసాయం 2) నిర్మాణ రంగం 3) పాడి పరిశ్రమ 4) గనుల తవ్వకం

**14.** కేంద్ర భూ సంస్కరణల సంఘం సిఫారసుల ప్రకారం నీటి పారుదల వసతి ఉండి, సంవత్సరానికి రెండు పంటలు పండే భూముల గరిష్ఠ భూ పరిమితి ఎంత?

1) 5 – 10 ఎకరాలు 2) 10 – 18 ఎకరాలు

3) 18 – 27 ఎకరాలు 4) 27 – 54 ఎకరాలు

**15.** భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో ఏ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1973 జనవరి 1 2) 1974 జనవరి 1 3) 1975 జనవరి 1 4) 1975 ఏప్రిల్ 1

**16.** కొమరం భీమ్ తెలంగాణ ప్రాంతంలో ప్రారంభించిన గిరిజన ఉద్యమం పేరు ఏమిటి?

1) జోడేఘాట్ 2) రంప 3) మన్యం 4) కోయిల కొండ

**17.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| I. బ్లూ రివల్యూషన్ | a) హరిత విప్లవం |
| II. గ్రీన్ రివల్యూషన్ | b) నూనె గింజల ఉత్పత్తి |
| III. ఎల్లో రివల్యూషన్ | c) సముద్ర ఉత్పత్తులు |
| IV. వైట్ రివల్యూషన్ | d) పాల ఉత్పత్తులు |

1) I-a, II-c, III-b, IV-d 2) I-c, II-a, III-b, IV-d

3) I-c, II-a, III-d, IV-b 4) I-d, II-c, III-b, IV-a

**18.** భారతదేశంలో అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

1) 1964 – 65 2) 1965 – 66 3) 1966 – 67 4) 1967 – 68

**19.** కేంద్ర ప్రభుత్వం ఏ పంటలకు సంబంధించిన ధరల్లోని హెచ్చుతగ్గులను నియంత్రించడానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని భావిస్తోంది?

ఎ) తేయాకు బి) పొగాకు సి) కాఫీ డి) రబ్బర్

1) ఎ, సి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే 3) ఎ, సి, డి మాత్రమే 4) ఎ, బి, సి, డి

**20.** ఏ కమిటీ సిఫారసుల మేరకు 1965లో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు?

1) అశోక్ మెహతా కమిటీ
2) శివరామన్ కమిటీ
3) వై.కె.అలఘ్ కమిటీ
4) ఎల్.కె.ఝా కమిటీ

**21.** 'వ్యవసాయదారుడికి వర్షాల తర్వాత ప్రధాన శత్రువు వ్యవసాయ ధరల్లోని మార్పులే' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) సర్ రోజర్ థామస్
2) ఆర్థర్ లూయిస్
3) ఎం.ఎస్.స్వామినాథన్
4) అశోక్ మెహతా

**22.** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?

1) 1980 జులై 12
2) 1982 జూన్ 12
3) 1982 జులై 12
4) 1983 జూన్ 12

**23.** నిర్దిష్ట కాలంలో వివిధ పంటల కింద ఉన్న భూమి విస్తీర్ణం దేన్ని తెలియజేస్తుంది?

1) పంటల తీరు
2) భూమి వినియోగం
3) భూసారం
4) భూమి ఉత్పాదకత

**24.** భారతదేశంలో మొదటి సహకార ఉద్యమం ఏ రంగంలో ప్రారంభమైంది?

1) వ్యవసాయ మార్కెటింగ్
2) వ్యయసాయ పరపతి
3) వినియోగదారుల సహకారం
4) పాడి సహకారం

**25.** చరానుపాత సూత్రం ప్రకారం ఒక వ్యవసాయ క్షేత్రంపై ఇతర ఉత్పత్తికారకాల వినియోగాన్ని మార్చకుండా ఒకేఒక ఉత్పత్తి కారకాన్ని క్రమంగా పెంచితే వచ్చే ప్రతిఫలాలను ఏమంటారు?

1) పెరుగుతున్న ప్రతిఫలాలు
2) క్షీణ ప్రతిఫలాలు
3) స్థిర ప్రతిఫలాలు
4) మొదట పెరుగుతున్న ప్రతిఫలాలు, తర్వాత క్షీణ ప్రతిఫలాలు

**26.** భారతదేశంలో హరిత విప్లవానికి సంబంధించి కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) హరిత విప్లవం గోధుమ, వరి పంటల విషయంలో బాగా విజయవంతమైంది.
2) హరిత విప్లవం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగాయి.
3) హరిత విప్లవం వల్ల ఆదాయ అసమానతలు తగ్గాయి.
4) హరిత విప్లవం వల్ల సగటు ఉత్పాదకత పెరిగింది.

**27.** వ్యవసాయ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) భాను ప్రతాప్ సింగ్ కమిటీ
2) రాజ్ కమిటీ
3) మల్హోత్రా కమిటీ
4) ఖుస్రో కమిటీ

**28.** భారతదేశంలో 'ఆపరేషన్ ఫ్లడ్' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

1) 1969
2) 1970
3) 1972
4) 1975

**29.** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) ఏ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది?

1) రీఫైనాన్స్ సౌకర్యం
2) రైతులకు ప్రత్యక్ష పరపతి సౌకర్యం
3) గ్రామీణ మహిళలకు పరపతి సౌకర్యం
4) గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక్ష పరపతి సౌకర్యం

**30.** కేంద్ర ప్రభుత్వం 1999 – 2000లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ కృషి బీమా యోజన వేటికి వర్తిస్తుంది?

1) ఆహార పంటలకు
2) ఆహారేతర పంటలకు
3) పప్పు, నూనె గింజల పంటలకు
4) అన్ని పంటలకు

**31.** 'ప్రజలందరికి వారికి కావలసిన మౌలిక ఆహారం అన్నికాలాల్లో భౌతికంగా, ఆర్థికంగా తప్పనిసరిగా అందుబాటులో ఉండేవిధంగా చేయడమే ఆహార భద్రత' అని నిర్వచించింది ......

1) ఆహార వ్యవసాయ సంస్థ
2) ప్రపంచ అభివృద్ధి నివేదిక
3) ప్రపంచ ఆరోగ్య సంస్థ
4) ఐక్యరాజ్యసమితి

**32.** భారతదేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?

1) ఆహారధాన్యాల మార్కెట్‌లో ధరలను స్థిరీకరించడానికి ఇది ఒక శక్తిమంతమైన సాధనం.
2) 1992 జనవరి నుంచి ప్రభుత్వం పునర్నిర్మిత ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టింది.
3) 1916 డిసెంబరులో లక్షిత ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టారు.
4) పైవన్నీ సరైనవే

**33.** 11వ ప్రణాళిక చివరినాటికి జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద బియ్యం, గోధుమ, పప్పుధాన్యాల ఉత్పత్తులను (వరుసగా) అదనంగా ఎంతకు పెంచాలని నిర్దేశించారు? (మిలియన్ టన్నుల్లో)

1) 8, 10, 2
2) 10, 8, 2
3) 12, 10, 8
4) 2, 8, 10

**34.** వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ కోసం ప్రణాళికలు రూపొందించడం, ప్రోత్సహించడం అనేది దేని లక్ష్యం?

1) జాతీయ సహకార అభివృద్ధి సంస్థ
2) భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య
3) రాష్ట్ర సహకార బ్యాంక్
4) భారత వ్యవసాయ పరిశోధన మండలి

**35.** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహారధాన్యాలను పంపిణీ చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసే ధరను ఏమంటారు?

1) కనీస మద్దతు ధర
2) సేకరణ ధర
3) జారీ ధర
4) పరిపాలన ధర

**36.** భారతదేశ ఆర్థిక వ్యవస్థ 8 శాతానికి పైగా వృద్ధిరేటును సాధించాలంటే వ్యవసాయ, అనుబంధ రంగాలు 4 శాతం వృద్ధిరేటు సాధించాలని నిర్దేశించిన ప్రణాళిక ఏది?

1) 9వ పంచవర్ష ప్రణాళిక
2) 10వ పంచవర్ష ప్రణాళిక
3) 11వ పంచవర్ష ప్రణాళిక
4) 12వ పంచవర్ష ప్రణాళిక

**37.** 2014 – 15 గణాంకాల ప్రకారం భారతదేశంలో హెక్టార్‌కు వరి సగటు దిగుబడి ఎంత? (కిలోగ్రాముల్లో)

1) 2290
2) 2390
3) 2490
4) 2590

**38.** ఎన్‌ఎస్‌ఎస్‌ఓ 70వ రౌండ్ డేటా ప్రకారం రైతులకు అవసరమైన మొత్తం పరపతిలో సంస్థాగతేతర మార్గాల ద్వారా అందుతున్న పరపతి ఎంత శాతం?

1) 35%
2) 40%
3) 43%
4) 45%

**39.** ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

1) 4
2) 3
3) 2
4) 1

**40.** ఆహార, వ్యవసాయ సంస్థ (FAO) విడుదలచేసిన ప్రపంచ ఆహార భద్రత నివేదిక – 2015 ప్రకారం పౌష్టికాహార లోపంతో ఉన్న వారి సంఖ్యలో భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

1) 1 2) 2 3) 3 4) 5

**41.** 2015 – 16లో ఖరీఫ్ పంట అయిన సాధారణ రకం వరి క్వింటాల్‌కు కనీస మద్దతు ధర ఎంత?

1) రూ. 1,360 2) రూ. 1,400 3) రూ. 1,410 4) రూ. 1,450

**42.** ప్రపంచ వాణిజ్య సంస్థ వర్తక గణాంకాల ప్రకారం 2014లో ప్రపంచ వ్యవసాయ ఎగుమతుల్లో భారతదేశం వాటా ఎంత శాతం?

1) 2.26% 2) 2.36% 3) 2.46% 4) 2.66%

**43.** మెట్టభూముల వ్యవసాయంపై కేంద్ర పరిశోధనా సంస్థ (సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్)ను ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) న్యూదిల్లీ 2) కోల్‌కతా 3) కాన్పూర్ 4) హైదరాబాద్

**44.** కిందివాటిలో గోదావరి నదితో సంబంధం లేని ప్రాజెక్ట్ ఏది?

1) శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ 2) పులిచింతల ప్రాజెక్ట్

3) ఎల్లంపల్లి ప్రాజెక్ట్ 4) ఇచ్చంపల్లి ప్రాజెక్ట్

**45.** కిందివాటిలో ఉపాంత వ్యవసాయదారులకు, వ్యవసాయ కూలీలకు, చేతివృత్తుల వారికి పరపతిని అందించే సంస్థలు ఏవి?

1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లు 2) వాణిజ్య బ్యాంక్‌లు

3) వ్యవసాయ పరోక్ష అభివృద్ధి సహాయ సంస్థ 4) నాబార్డ్

## జవాబులు

1-1; 2-2; 3-4; 4-3; 5-3; 6-4; 7-1; 8-4; 9-2; 10-1; 11-4; 12-3; 13-2; 14-2; 15-3; 16-1; 17-2; 18-3; 19-4; 20-4; 21-1; 22-3; 23-1; 24-2; 25-4; 26-3; 27-1; 28-2; 29-1; 30-4; 31-1; 32-4; 33-2; 34-1; 35-3; 36-4; 37-2; 38-2; 39-4; 40-2; 41-3; 42-3; 43-4; 44-2; 45-1.

**రచయిత: సీహెచ్. వెంకట్ రెడ్డి**